విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 22 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఇటు నామినేషన్లు..అటు ప్రచారాలు

- టీడీపీ, వైసీపీలోను ఇదే పరిస్థితి
- అభ్యర్థుల తరపున రంగంలోకి దిగిన కుటుంబ సభ్యులు
- నామినేషన్లకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు
- ఇప్పటికే పలు అభ్యర్థుల నామినేషన్లు పూర్తి
- నేడు యర్రగొండపాలెంకు షర్మిల రాక
- నియోజకవర్గాలపై ఇండియా కూటమి అభ్యర్థుల ప్రభావం
- ప్రచారంలో దూసుకుపోతున్న నేతలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో ఎన్నికల వాతావరనం వేడెక్కింది. బరిలో నిలిచిన అభ్యర్థులు ఒకపక్క నామినేషన్ కోలాహలం మరోపక్క ప్రచార పర్వంతో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా అధికార ప్రతిపక్షాలపై విమర్శలు సంధిస్తూ తాము అధికారంలోకి వస్తే చేయబోయే అంశాలను ప్రస్తావిస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను వివరిస్తూ ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. ఈ నెల 18 నుంచి 25వ తేది వరకు నామినేషన్‌ల ప్రక్రియ కొనసాగనుండటంతో ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు నామినేషన్లు వేయగా నేడు, రేపు, ఎల్లుండి మిగిలినవారు నామినేషన్ దాఖలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇండియా కూటమి అభ్యర్థులు గెలుపును కాంక్షిస్తూ వారు కూడా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల నేడు యర్రగొండపాలెం రానున్నారు. అక్కడ ఇండియా కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతున్న అజితారావు నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ, బహిరంగ సభలో ఆమె పాల్గొని ప్రసంగించనున్నారు. వైసీపీ, టీడీపీకి చెందిన అభ్యర్థులు కూడా పోటాపోటీగా నామినేషన్లు వేసేందుకే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దర్శి, కనిగిరి, ఒంగోలు, కొండేపీ, సంతనూతలపాడు, మార్కాపురంలో ఉన్న వైసీపీ టీడీపీ అభ్యర్థులు వారి పేరు బలాన్ని బట్టి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ రెండు మూడు రోజుల్లో నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి వేలాది మంది జనసమీకరణ చేసి భారీ ఎత్తున మరోసెట్ నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నేడు టీడీపీ దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి కొండేపి వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సురేష్ నేడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థులతో పాటు పక్క మిగతా 2 లో ...

బీ ఫారాలు అందుకున్న టీడీపీ అభ్యర్థులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో పోటీ చేస్తున్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డితో పాటు ఏడు నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆదివారం ఉండల్లిలో బీ ఫారాలు అందుకున్నారు. ప్రకాశం జిల్లాలో పోటీలో ఉన్న ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డితో పాటు ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్ధన్, దర్శి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం అభ్యర్థి ఎరిక్షన్‌బాబు, గిద్దలూరు అబ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, కనిగిరి అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కొండేపీ అభ్యర్థి డోలా బాల వీరాంజనేయస్వామి ఆదివారం అందరూ కలిసికట్టుగా ఉండవల్లి వెళ్లారు. అక్కడ చంద్రబాబు నాయుడును కలిసి ఆయన ఆశీస్సులు తీసుకొని బీ ఫారాలు అందుకున్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు. యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేయగా 22,24,25న మిగిలిన అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ అబ్యర్థులందరూ కలిసిమెలిసి ఉత్సాహ భరిత వాతావారణంలో పోటీ చేస్తున్నారు. ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి సహాయ సహకారాలు అందించుకుంటున్నారు. గతంతో మిగతా 2 లో ...

నేడు ఆదిమూలపు సురేష్ నామినేషన్

2లో

నేడు ఏలూరి నామినేషన్

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు ఏర్పాట్లు చేశారు. నామినేషన్ మహోత్సవ వేడుకకు తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ఉదయం 9 గంటలకు క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరుతారు. మధ్యాహ్నం 12:30కు పర్చూరు బొమ్మల సెంటర్లో జరిగే బహిరంగ సభలో ఎమ్మెల్యే ఏలూరి ప్రసంగిస్తారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తారు. ఎమ్మెల్యే ఏలూరి నామినేషన్ మహోత్సవ రూట్ మ్యాప్ పర్చూరు నియోజకవర్గ తెలుగుదేశం, బిజెపి,జనసేన ప్రజా కూటమి అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావు సోమవారం ఉదయం 9గంటలకు నామినేషన్ మహోత్సవ కార్యక్రమానికి భారీ ర్యాలీగా క్యాంపు కార్యాలయ నుంచి బయలుదేరతారు. మార్టూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండా అనంతరం గన్నవరం రోడ్డు లోని వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు.అనంతరం దండుద్రోవ మీదగా యనమదల ఆంజనేయ విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తారు. యద్దనపూడి మీదిగా పెద్ద జాగర్లమూడిలోని చెరువు కట్ట వద్ద గల మహంకాళీమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం పెద్దవారిపాలెంలో ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పూజలు చేస్తారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు చేస్తారు. కొల్లవారిపాలెం మీదగా పర్చూరు చేరుకుంటారు. పర్చూరులోని సాయి బాబా ఆలయంలో పూజలు చేస్తారు.అనంతరం మధ్యాహ్నం 12.30 పర్చూరు బొమ్మలు సెంటర్ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం ర్యాలీగా పర్చూరు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తారు.

బాపట్ల పార్లమెంట్ క్లీన్ స్వీప్ చేయాలి

- అభ్యర్థులకు చంద్రబాబు దిశా నిర్దేశం
- బీఫారాలు అందజేత

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ ఒక ఎంపీ స్థానాలలో పోటీ చేసే టీడీపీ అభ్యర్థులకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదివారం బీఫారంలు అందజేశారు.అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అభ్యర్థులకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన దిశానిర్దేశం చేశారు. వేమూరు అభ్యర్థి నక్క ఆనందబాబు, రేపల్లె అనగాని సత్యప్రసాద్,బాపట్ల వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎం.ఎం కొండయ్య, అద్దంకి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఏలూరు సాంబశివరావు, సంతనూతల పాడు విజయ్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి తన్నేటి కృష్ణ ప్రసాద్‌లకు చంద్రబాబు బి ఫారాలను స్వయంగా అందజేశారు.బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని చంద్రబాబు అభ్యర్థులకు సూచించారు.గెలుపే లక్ష్యంగా విశ్రమించకుండా ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి మేనిఫెస్టోను వివరిస్తూ ప్రజలు సైకిల్ గుర్తుకే ఓటు వేసేలా మలుచు కోవాలన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని ప్రమాణం చేయించారు.పార్టీ గెలుపు కోసం నేతలంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు.

బంగారు బాపట్లని నిర్మించడమే నా లక్ష్యం

బాపట్ల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి

నేడు బూదాల అజితారావు నామినేషన్

2లో

24న కరణం వెంకటేష్ నామినేషన్

ఏఐటీయూసీ సీనియర్ నేత జీవరత్నం మృతి

విశాలాంధ్ర-దర్శి : దర్శినియోజకవర్గం ఏఐటీయూసీ నాయకులు కే జీవరత్నం అనారోగ్య కారణంతో ఆదివారం మృతి చెందారు. ఏఐటీయూసీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ఎన్ఎస్పి డిపార్ట్మెంట్లో లస్కర్‌గా విధులు నిర్వహిస్తు ఇటీవల పదవీ విరమణ పొందారు. సీపీఐ కార్యదర్శి మడపకల రమేష్, ఏఐటీయూసీ కార్యదర్శి హనుమంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి జీవరత్నం భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో ఎన్ఎపి శాఖలో పనిచేసే కార్మికులు ఉన్నారు.

నేడు బూదాల అజితారావు నామినేషన్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఇండియా కూటమి బలపరిచిన యర్ర గొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూదాల అజితారావు నేడు యర్రగొండపాలెం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఒక సెట్ నామినేషన్ పత్రం దాఖలు చేయ నున్నట్లు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నామినేషన్ కార్య క్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు, ఇండియా కూటమి నాయకులు, స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు.

ప్రశాంతమైన ఎన్నికలే పోలీస్ శాఖ లక్ష్యం

విశాలాంధ్ర - బాపట్ల : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలతో సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడమే కాకుండా,మద్యం,నగదు,ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి అవకాశం వున్న ఇతర వస్తువులు అక్రమ రవాణాను అరికట్టడానికి వాహన తనిఖీలలో నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా తగిన భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.అందులో భాగంగా సమస్యాత్మక గ్రామాలలో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. మద్యం,నగదు,ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి వాహన తనిఖీలను ముమ్మరం చేస్తున్నామని, దీనికోసం సాయుధ బలగాలను కూడా వినియోగిస్తున్నామన్నారు. జిల్లాలో ఎవరైనా ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన,ఎన్నికలు నియమావళి అతిక్రమించిన, ప్రజలను ప్రలోభాలకు గురిచేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

రేపు చీమకుర్తికి షర్మిల రాక

విశాలాంధ్ర-చీమకుర్తి : ఈ నెల 22వ తేదీన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏపీ.పి.సి.సి. అధ్యక్షురాలు వైయస్ షర్మిల చీమకుర్తి విచ్చేయుచున్నారని, సంతనూతలపాడు కాంగ్రెస్ అభ్యర్థి పాలపర్తి విజయ్ రాజ్ తెలియజేశారు. చీమకుర్తిలోని మెయిన్ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె ప్రసంగిస్తారని చీమకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొనాలని తెలియజేశారు.

24న కరణం వెంకటేష్ నామినేషన్

విశాలాంధ్ర - చీరాల : చీరాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో బుధవారం ఉదయం 9 గంటలకు వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నానని, నియోజకవర్గ ప్రజలందరు మద్దతు తెలపాలని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు.ఆదివారం వైఎస్ఆర్సీపీ క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులతో చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నాననీ, చీరాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వైఎస్ఆర్సీపీ ఇంచార్జిగా చీరాల నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని,తనకు మద్దతుగా ప్రతి వైఎస్ఆర్సీపీ అభిమాని కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. వైఎస్ఆర్సీపీ ఆవిర్భవించిన నాటి నుంచి చీరాలలో జెండా ఎగురలేదని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అందరం కలసికట్టుగా పనిచేసి చీరాలలో వైఎస్ఆర్సీపీ జెండా ఎగురెద్దామని, చీరాలను జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దామన్నారు.

బంగారు బాపట్లని నిర్మించడమే నా లక్ష్యం

బాపట్ల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బంగారు బాపట్లని నిర్మించడమే నా లక్ష్యమని ముచ్చటగా మూడోసారి కూడా బాపట్ల నియోజకవర్గ ప్రజలు తమను మరొకసారి ఆశీర్వదించి గెలిపించాలని కోన రఘుపతి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో కోనా రఘుపతి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ డబ్బులు పంచి వేల మంది ప్రజలను నామినేషన్‌కు తరలించే సంస్కృతి మా పార్టీకికి లేదన్నారు. ర్యాలీకి సుమారు ఇరవై నుంచి ముప్పై వేల మంది స్వచ్ఛందంగా హాజరయ్యారని వైయస్సార్సీపీలో పేదలు, బడుగుల,బలహీనవర్గాలు ఉన్నారని వారందరు కూడా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అభినందిస్తూ ర్యాలీకి హాజరయ్యారని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ఒక నమ్మకానికి,అపనమ్మకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు. నమ్మకానికి ప్రతినిధిగా వైయస్ జగన్ నిలువెత్తు అపనమ్మకానికి చంద్రబాబు నాయుడు నిదర్శనంగా ఉన్నారన్నారు.మానిఫెస్టో అంటే దాని నిర్వచనం పవిత్ర గ్రంథంగా మార్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సొంతమన్నారు.ఇచ్చిన మాటను, ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకున్న జగన్ కు ఉన్న ప్రజాదరణ చూసి విపక్షాలు బురద చల్లుతున్నాయన్నారు.24న వైకాపా ప్రవేశ పెట్టబోవు చున్న నూతన మ్యానిఫెస్టో మరింత ప్రజారంజకంగా ఉంటుందన్నారు. జగనన్నతోనే సంక్షేమ పథకాలు సాధ్యమన్నారు. జగనన్న రావాలని జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్య మంత్రి జగన్ అధికారంలోకి రావాలన్నారు.అట్టడుగు వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు లభిస్తేనే నిజమైన అభివృద్ధి అన్నారు.సంక్షేమం,అభివృద్ధి రెండూ అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. పేదలకు సంక్షేమం, మరోపక్క రాష్ట్రంలో శాశ్వత అభివృద్ధి ప్రణాళికలు రచించారని తెలిపారు.బాపట్ల నియోజకవర్గంలో కొత్తగా 38 సచివాలయాలు 28 ఆర్‌బికేలు నిర్మించామని వాలంటీర్లు తమ విస్తృత సేవలతో ప్రజల మన్ననలు పొందరన్నారు.ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన ఆదర్శ ప్రాయంగా ఉందని సచివాలయాల వ్యవస్థ రూపకల్పన వలన ప్రజలకు అత్యంత అందుబాటులోకి ప్రభుత్వ యంత్రాంగం వచ్చిందన్నారు. ఈ సమావేశం అనంతరం వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు మండే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పిట్లలవానిపాలెం మండలం అల్లూరు యాదవపాలేనికి చెందిన 20 మంది కోన రఘు పతి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వాళ్ళందరికి కోనా రఘుపతి పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు,మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారామిరెడ్డి, పార్టీ కన్వీనర్లు రాఘవరెడ్డి, ఎల్లవుల ఏడుకొండలు,గవిని కృష్ణ మూర్తి, లీలా శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ చిన్న పోతుల హరి బాబు, రాజశేఖర్, జోగి రాజా, యెహోషువ తదితరులు పాల్గొన్నారు.

ఇటు నామినేషన్లు..అటు ప్రచారాలు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల అభ్యర్థులను కూడా ఆహ్వానించారు. గతంలో వైసీపీ, టీడీపీ వారు వేసే నామినేషన్లకు భిన్నంగా అంతకన్న రెట్టింపు స్థాయిలో నామినేషన్ దాఖలు చేసేందుకే ఏర్పాట్లు చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రచార అస్త్రాన్ని కూడా పదునుపెట్టారు. ఇప్పటికే బరిలో ఉన్న అభ్యర్థుల కుటుంబ సభ్యులు కూడా ప్రచారంలో తిరుగుతున్నారు. భార్యలు, కోడళ్లు, కుమారులు, వారి బంధుగళం ప్రచారం చేపడుతున్నారు. మొత్తం మీద ఈసారి ఎన్నికల వేడి ఎక్కువగా ఉంది. ఎవరి గెలుపును అంత ఈజీగా ముందుగానే ఎవరు అంచనా వేయలేకపోతున్నారు. నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థులు పోటా పోటీగా ప్రచార కార్యక్రమాలతో పాటు ఎన్నికల నిర్వహణ చేస్తున్నారు. మొత్తం మీద ఈ నెల 25వ తేది వరకు నామినేషన్ల ప్రక్రియకు అవకాశం ఉన్న నేపథ్యంలో నామినేషన్ల అనంతరం ప్రచార కార్యక్రమం మరింత ఊపందుకోనుంది.

బీ ఫారాలు అందుకున్న టీడీపీ అభ్యర్థులు

(మొదటిపేజీ తరువాయి)

పొల్లుకుంటే లేదా వైసీపీ పార్టీతో పోల్చినా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు మాత్రం కొత్త నాందికి శ్రీకారం పలికారు. అందరూ కలిసికట్టుగా ఒకేమాటపై నిలబడుతూ ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్టు సాధించుకునే దగ్గర నుంచి బీఫారాలు అందుకునే వరకు అందరూ కలిసికట్టుగా పయనించారు. చంద్రబాబు నాయుడు కూడా జిల్లాలో నాయకుల మధ్య ఉన్న సమన్వయం గుర్తించి పాతవారికే పట్టంకట్టారు. దర్శి నియోజకవర్గం నుంచి ఒక గొట్టిపాటి లక్ష్మి మినహాయిస్తే మిగిలిన వారందరూ 2019లో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన వారే వీరికే మళ్లీ టిక్కెట్టు కేటాయించి ప్రోత్సహించారు. అందరూ అదే నియోజకవర్గంలో గత పదేళ్లుగా పనిచేయడంతో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో కూడా వీరికి ఈజీ అయ్యింది. ఇదే ఉత్సాహంతో జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు గెలిచి గిఫ్ట్‌గా ఇస్తామని హామీ ఇచ్చి ఉండవల్లి నుంచి ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు.

నేడు ఆదిమూలపు సురేష్ నామినేషన్

విశాలాంధ్ర-టంగుటూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా నేడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ నామినేషన్ వేయనున్నారు. ఆదిమూలపు సురేష్ ఆయన స్వస్థలం మార్కాపురం, దక్షిణ మధ్య రైల్వేలో ఐఆర్ఎస్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2007లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి రాజకీయాలలోకి వచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో వేల తొమ్మిదిలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసి గెలిచారు. తదనంతరం జరిగిన రాష్ట్ర విభజన వంటి పరిణామాల వల్ల కాంగ్రెస్ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సంతనూతలపాడు నియోజకవర్గ నుండి పోటీ చేసి గెలిచారు. నాటి అధికారం ప్రభుత్వం ఎన్నో ప్రలోభాలు పెట్టి కేసులు పెట్టినప్పటికీ పార్టీని వీడకుండా జగన్ ను వెన్నంటే ఉన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా దగ్గరయ్యారు. 2019లో ఎర్రగొండపాలెం నియోజకవర్గం నుండి పోటీ చేసి హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక అయిన నాడు- నేడు పథకాన్ని అమలు చేయడంలో విద్యాశాఖ మంత్రిగా ఆదిమూలపు సురేష్ తనదైన ముద్ర వేసుకున్నారు. అంతే కాకుండా వైయస్ జగన్మోహన్‌రెడ్డి క్యాబినెట్లో రెండోసారి రాష్ట్ర మున్సిపల్ శాఖ, పట్టణా భివృద్ధి శాఖ మంత్రిగా నియమితుల య్యారు. అభివృద్ధి విషయంలో తనదైన ముద్రను వేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో వరుసగా రెండుసార్లు మంత్రి మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం పార్టీ అధినేతకు ఆదిమూలపు సురేష్ ఎంత సన్నిహితుడు చెప్పనక్కర్లేదు.

నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి - ఆదిమూలపు సురేష్

కొండెపి నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్నానని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ సురేష్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం ఎనిమిది గంటలకు సింగరాయకొండ వైసీపీ కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు చేస్తారు. అనంతరం సింగరాయకొండ నుండి ర్యాలీగా బయలుదేరి టంగుటూరు చేరుకొని జాతీయ నాయకులకు నివాళులు అర్పిస్తారన్నారు. టంగుటూరు నుండి కొండెపి చేరుకుని అక్కడ బహిరంగ సభ అనంతరం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రక్షణ కల్పిస్తాం ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండని త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు,యస్ ఐ సాంబ శివయ్య తెలిపారు. త్రిపురాంతకం మండలంలోని కొన్ని గ్రామాల్లో ఆదివారం పోలీస్ ప్రత్యేక బలగాలతో కవాత్ నిర్వహించారు.సిఐ సుబ్బారావు, యస్ఐ సాంబ శివయ్య ఆధ్వర్యంలో త్రిపురాంతకం, మిటపాలెం గణపవరం, ఎండురివారి పాలెం ఉమ్మడివరం, వెల్లంపల్లి, ఒడ్డుపాలెం, మీట్లపాలెం, మరికొన్ని గ్రామాల్లో కవత్ నిర్వహించారు. సీఐ, యస్ఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతి ఒక్క ఓటరు తమకు వున్న ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎవ్వరైనా ఎన్నికల అల్లరులు, వివాదాలు సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించి ఎవరికైనా సమస్య వస్తె తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రశాంత వాతా వరణంలో ఓటు వేసే విధంగా జాగ్రతలు తీసుకోవడం,రక్షణ కల్పించడం పోలీసుల బాధ్యత అని గుర్తు చేశారు.

బీఫారం అందుకున్న స్వామి, మాగుంట

విశాలాంధ్ర-టంగుటూరు : కొండేపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులు మీదుగా బీఫామ్ అందుకున్నారు. ఆయనతోపాటు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కూడా బీఫామ్ అందుకున్నారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రకాశం జిల్లాకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేయుచున్న అభ్యర్థులకు బీఫామ్ లు అందజేశారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో సుభిక్ష పాలన కొనసాగాలంటే వైయస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఆయన సుడిగాలి పర్యటనలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కోడిగుంపలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఇంటికి పెన్షన్ చేర్చాలన్న, పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్య కావాలన్న, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు పూర్తివ్వాలన్న, అమ్మఒడి, రైతు భరోసా కొనసాగాలన్న మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ అభినందనలు

విశాలాంధ్ర-చీమకుర్తి : రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ నందు 38 సంవత్సరములు జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం చేసి, పదవీ విరమణ చేసిన చీమకుర్తి పట్టణానికి చెందిన తెల్లమేకల గాంధీ రిటైర్మెంట్ ఫంక్షన్‌కు హాజరై అభినందనలు తెలిపిన సంతనూతలపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మరియు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మేరుగు నాగార్జున మరియు చీమకుర్తి పట్టణ అభివృద్ధి సంఘం అధ్యక్షులు, మరియు జె.వి.వి. అధ్యక్షులు డాక్టర్ బి జవహర్, మున్సిపల్ ఎక్స్ అఫిషియో సభ్యులు ఎస్.కె. ఖాదర్ బాషా, తదితరులు హాజరై వారికి అభినందనలు తెలియజేశారు.

గడప గడపకు విస్తృతంగా ప్రచారం చేపట్టిన మేరుగు నాగార్జున

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పేర్నమిట్ట గ్రామ ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌లో ఆదివారం గడపగడపకు విస్తృత ప్రచారం చేపట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జునకు పేర్నమిట్ట గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తినేని విజయ భరత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అలాగే మండలంలోని మంగమూరు గ్రామంలో నూతనముగా వైఎస్ఆర్‌సిపి కార్యాలయంను ఎస్ఎన్ పాడు నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగునాగార్జున రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ముందుగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు , నాగార్జున మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వైఎస్ఆర్‌సిపి పార్టీకి వేసి ఎంపీ నందిగామ సురేష్ ఎమ్మెల్యే మేరుగు నాగార్జున గెలిపించుకోవాలని. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు దుంపాచెంచిరెడ్డి జేసిఎస్ నాయకులు దుంపాయల మందరెడ్డి సీనియర్ నాయకులు చీమకుర్తి సొసైటీ అధ్యక్షులు గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి అబ్బూరి శంకర్రావు తేళ్ల వీరభద్రరావు దమ్మాల శ్రీను పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫైరింగ్ పోటీలకు ఎన్‌సీసీ కాడెట్

విశాలాంధ్ర - చీరాల : చీరాలలోని 23వ ఆంధ్ర బెటాలియన్ యూనిట్ నుండి కాడెట్ వై జగదీశ్వరి రాష్ట్ర స్థాయి ఫైరింగ్ పోటీలకు ఎంపికైనట్లు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్ తెలిపారు.గుంటూరు గ్రూప్ పరిధిలో జరిగిన ఫైరింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరచి జగదీశ్వరి ఈ ఘనత సాధించిందని తెలిపారు.మే 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరిగే రెండు రాష్ట్రాల(ఆంధ్ర,తెలంగాణ) ఫైరింగ్ పోటీలలో జగదీశ్వరి సుమారు 360 మంది కాడేట్స్‌తో పోటీపడే అవకాశం ఉందని, ఎంపికైన కాడెట్ జగదీశ్వరి బెటాలియన్ పరిధిలోని నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న దన్నారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జి సుబేధార్ మేజర్ ముకేశ్ కుమార్, సుబేదార్ సత్యంద్ర సింగ్,బెటాలియన్ హవల్దార్ మేజర్ రమేష్,ఎన్ సీసీ అధికారులు పాల్గొన్నారు.

పురోహితులపై దాడులు సరికాదు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వివాహ క్రతువు జరిపిస్తున్న పురోహితునిపై ఆకతాయిలు చేసిన దాడి క్షమార్హమైనది కాదని,దీనిని ఖండిస్తున్నట్లు చీరాల బ్రాహ్మణ పురోహిత సేవాసంఘం సభ్యులు తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం యు. కొత్తపల్లి మూలపేట గ్రామంలో వివాహ తంతును జరిపించడానికి పురోహితుడు ఆచెల్ల సూర్యనారాయణమూర్తి శర్మ వెళ్లగా,వివాహక్రతువు సమయంలో కొంతమంది ఆకతాయిలు పురోహితుని మీద వాటర్ ప్యాకెట్లు,పసుపు,కుంకుమ,కొబ్బరి బొండాలు,చేతి సంచులు,పాత గుడ్డలు వేసి దాడి చేయడం సరికాదన్నారు. పురోహితుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.లేని పక్షంలో అన్ని హిందూ సంఘాలతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శనగవరపు నాగ మల్లేశ్వరశర్మ, మంత్రిప్రగడ ఆంజనేయ శర్మ,అప్పాజోశ్యుల బదరి నారాయణ, కళ్యాణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బీ ఫారం అందుకున్న కొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా చీరాల నియోజకవర్గ తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి మద్దులూరి మాల కొండయ్య బీ ఫారం అందుకున్నారు.తదుపరి కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేతన కొండలోని శ్రీ ఆర్.కె ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న శ్రీవెల్లమ్మ సమేత గంగాభవాని ఆలయంలో అమ్మవారి చెంత బీ ఫారం ఉంచి అమ్మవారి ఆశీస్సులు,అనుగ్రహం కోరుకున్నారు.ఈ నెల 24వ తేదీ చీరాలలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మండలం లోని వాడరేవు గ్రామస్థులు, తోటవారిపాలెం, పాతచీరాల, కావూరివారిపాలెం గ్రామస్థులు కొండయ్యకు మద్దతు తెలిపారు. వారికి యువ నాయకులు మహేంద్రనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెదేపా ఎన్నికల పరిశీలకులు ముప్పవరపు వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.గెలుపే లక్ష్యంగా పని చేయాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఎం.జీ.సీ కాలనీలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి, తెదేపాను అధికారంలోకి తీసుకు రావాలని కొండయ్య తనయ శివ నారాయణి దేవి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో తెదేపా, భాజపా, జనసేన పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన దంపతులకు తాండ్ర ఆశీస్సులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : చెరుకుపల్లి మండలం గూడవల్లి కళ్యాణ మండపంలో మాజీ సైనికుడు తాడివాక రుక్మానందరావు కుమారుని దంపతులు వివాహానికి మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు సభ్యులతో కలిసి హాజరయ్యారు. నూతన దంపతులు చిత్తరంజన్, రమ్యశ్రీలకు శుభాకాంక్షలు తెలిపి సంతోషంతో నిండు నూరేళ్ళ ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు,ేంపల్లె అసోసియేషన్ అధ్యక్షులు మహబూబ్ శుభాని బేగ్, నిజాంపట్నం అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సుల్తాన్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని పెదరావి పాడు, తమ్మలూరు, కొమ్మవరం, బొప్పుడివారి పాలెం, అయోధ్య నగర్ గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ముఖ్యమంత్రి జగనన్నను తిరిగి సీఎంను చేసు కోవాలని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ విధంగా ప్రజల వద్దకు వచ్చి పనిచేయలేదు అన్నారు. తెలుగుదేశం అరాచకాలు సృష్టిస్తోందని, వాటిని తిప్పి కొట్టాలని వైయస్సార్‌సిపి శ్రేణులకు బూచేపల్లి పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పైనే టిడిపి వారు దాడికి తెగబడితే. ఇక గ్రామాల్లో సామాన్య మానవుడి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. వాలంటీలను చంద్రబాబు అసభ్యంగా చిత్రీకరించడం ఎంతో బాధగా ఉందన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు కావాలంటే వైయస్ ఆర్సీపీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ స్థాయిలో నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి ప్రజలకు వైఎస్ఆర్‌సిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. అబద్దానికి, వాస్తవానికి, నీతికి, నిజాయితీకి మధ్య జరుగుతున్న యుద్ధమే ఈ ఎన్నికలు అని స్పష్టం చేశారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ, బీసీ, ఎస్టి, మైనారిటీ లకు అన్ని విధాలుగా న్యాయం చేశారన్నారు. ముందుగా గ్రామంలోని మహిళలు బూచపల్లి శివ ప్రసాద్ రెడ్డికి స్వాగతం పలుకుతూ పూలు చల్లుతూ బ్రహ్మరథం పడుతూ గ్రామంలోనికి ఆహ్వా నించారు. గ్రామ సర్పంచి గౌర్ల శ్రీదేవి రాముడు, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య, వైసిపి మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, సర్పంచుల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయ డైరీ ఎండి ఎనుముల శ్రీనివాసరెడ్డి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల వెంకటేశ్వర రెడ్డి, మారెళ్ళ సర్పంచి గోపన బోయిన వెంకటేశ్వర్లు, శ్రీని వాసరావు, పసుపుగల్లు ఉప సర్పంచి బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డి, ఇరుగుల కొండారెడ్డి, అబ్బనీఅంజిరెడ్డి, గాదె నాసరరెడ్డి, మేదరమెట్ల కోదండ రామయ్య, చింతల అంజిరెడ్డి, గొంది వెంకట అప్పారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల చేతులమీదుగా బీ ఫారం అందుకున్న కొండారెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దరిశి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుట్లూరి కొండారెడ్డి పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల చేతుల మీదుగా బి ఫారం అందుకున్నారు. నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలరెడ్డికి సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ రాఘువీరారెడ్డికి సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్దరాజుకి మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రకి ఏఐసీసీ సెక్రెటరీ సిరిమల్లి ప్రసాద్‌కి ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డికి, దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ధన్యవాదాలు తెలియజేస్తూ దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీని గెలిపించమని దర్శి నియోజకవర్గం ప్రజలకు కోరారు. దరిశి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని అన్నారు.

బీ-ఫారం అందుకున్న గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దర్శి తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బి ఫారం అందుకున్నారు. ఆదివారం మంగళగిరి జాతీయ పార్టీ కార్యాలయంలో బాబు చేతుల మీదుగా లక్ష్మి బి ఫారం అందుకుని ఆయనకు దర్శి అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా దర్శి ప్రజలకు నేను రుణపడి ఉంటాను అని సేవకురాలుగా పనిచేస్తానని ఒక డాక్టర్‌గా గొట్టిపాటి వారసురాలుగా దర్శిని అభివృద్ధి దశలో మారుస్తానని విద్యా వైద్యం కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు నిరుద్యోగులకు అవకాశాలు వచ్చే విధంగా పారిశ్రామిక అభివృద్ధికి తాగునీటి సమస్యలు తీర్చేందుకు గొట్టిపాటి బిడ్డగా మీ ఇంటి ఆడబిడ్డగా పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఎన్నికల్లో లక్ష్మిని మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

యువత ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - మార్టూరు : యువత ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.ఆదివారం మార్టూరుకు బండి నాగేశ్వరావు కాలనీకి చెందిన కొత్తపల్లి సన్నీ తన మేధో సంపత్తితో రూపొందించిన అగ్రికల్చర్ డ్రోన్,నూతన షోరూమ్ను ఎమ్మెల్యే ఏలూరి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలకు అన్ని రకాల ఉపయోగపడే ఆధునిక పరిజ్ఞానంతో రూపొందించిన ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. అన్నదాతలు విప్లవాత్మక మార్పులతో ఆర్థిక బలోపేతం సాధించాలని ఆకాంక్షించారు.నూతన ఆవిష్కరణ వైపు యువత మొగ్గ చూపాలన్నారు. సన్నీ యువతకు ఆదర్శమని కొనియాడారు.

ఘనంగా 'రాయల్ పయనీర్' ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరులోని రాయల్ పయనీర్స్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర హాజరయ్యారు. విశిష్ట అతిథిగా మార్టూరు మండల విద్యాశాఖాధికారి వస్త్రం నాయక్ గౌరవ అతిథులుగా రావుల బాపయ్య హాజరై మాట్లాడారు.సంస్థ కరస్పాండెంట్ డైరెక్టర్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో సుధీర్ సంద్ర మాట్లాడుతూ దాదాపు 30సంవత్సరాలుగా రాయల్ ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత శిఖరాలకు అధిరోహించిన సంస్థ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. విద్యుత్ విద్యతోపాటు అత్యుత్తమ క్రమశిక్షణతో చదివి ఎంతోమంది డాక్టర్లు,ఇంజనీర్లు, వ్యాపారవేత్తలుగా ఎదిగారన్నారు.నేటి పోటీ ప్రపంచంలో పూర్తిగా ఇంగ్లీష్ అందించాలనే లక్ష్యంతో అన్ని హంగులతో రాయల్ పయనీర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అభినందనీయం అన్నారు.గతంలో విద్యార్థులకు నేటి విద్యార్థులకు ఎంతో వ్యత్యాసం ఉందని నేటి కంప్యూటర్ యుగానికి తగ్గట్టు పిల్లలు ఉన్నారని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు నెలకు రెండు సార్లు అయినా స్కూలుకు వెళ్లి విద్యార్థి యోగక్షేమాలు చదువు గురించి కనుక్కోవాలని అప్పుడే

విద్యార్థులకు భయంతో చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు వెళ్లకుండా చదువుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి పేరం స్వప్న వారి సహాయ సహకారాలు అందించారు.సంస్థ ఇంచార్జి కె.మధుబాబు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పయనీర్స్ ప్రిన్సిపాల్ బి.రాధిక,రాయల్ హైస్కూల్ హెడ్మాస్టర్ బాలసుబ్రహ్మణ్యం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మార్టూరు, పరిసరప్రాంతాలలో మునుపెన్నడు లేనివిధంగా అతి పెద్ద ఎల్ఈడి స్క్రీన్‌ను పయనీర్స్ నందు ఏర్పాటు చేయటం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర ఉపన్యాసం తల్లిదండ్రులను,విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది.రాయల్ పయనీర్స్ ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎన్నో ముఖ్యమైన సలహాలు, సూచనలు అందించారు. సంస్థ ఇంచార్జి కే.మధుబాబు మాట్లాడుతూ రాయల్ ఎడ్యుకేషన్ సొసైటీ 1995నుంచి ఎలా దినదినాభివృద్ధి చెందుతూ సంస్థ ప్రతిసంవత్సరం మార్టూరు విద్యారంగంలో సాధించిన అద్భుతమైన విజయాలను గురించి వివరించారు.ముఖ్యంగా పదవ తరగతి పరిక్షఫలితాలలో అద్భుతవిజయలను సాధిస్తూ ఒక్కరికో ఇద్దరికో కాకుండా అందర్నీ అగ్రస్థానంలో నిలబెట్టినటువంటి విద్యాసంస్థ రాయల్ విద్యాసంస్థ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మలి పలుకులలో సంస్థ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ పేరం రవీంద్రబాబు రాయల్ పయనీర్స్ స్థాపించటంలో గల విశేషాల్ని తెలిపారు.మార్టూరు చుట్టుపక్కల ప్రాంతాలలో అత్యాధునిక బోధనా పద్ధతులతో, పూర్తిస్థాయి అన్ని వసతులతో,ఆహ్లాదకరమైన తరగతి గది వాతావరణంతో,పూర్తిగా ఆంగ్లభాషా అమలుతో, విశాలమైన ప్లే గ్రౌండ్ కలిగిన రాయల్ పయనీర్స్ లో పిల్లవాడు పూర్తిస్థాయిలో డెవలప్ అవుతాడని ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు.తదుపరి కిండర్ గార్డెన్ పూర్తిచేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్,మెడల్స్‌తో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో విచ్చేసిన అతిథులకు పేరం రవీంద్రబాబు,పేరం స్వప్న గారి దంపతులు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

చంద్రబాబు నుండి బీ ఫారం అందుకున్న ఏలూరుకి అభినందనలు

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా తనయుడు మైనాంక్ తారకతో కలిసి బీ ఫామ్‌ను తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందుకున్నందుకు టీడీపీ నాయకుల అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సౌమ్యుడు,గత పది సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎంతోమంది ప్రజలకు కంటి ఆపరేషన్లు చేయించి కంటి చూపు అందించారని,గ్రామాల్లో ఎంతోమందికి కష్టం వచ్చిందంటే చేదోడు వాదోడుగా ఉన్నారని గ్రామాలలోఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలను పొందారని,తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు,అంతర్గత రహదారులు,త్రాగునీటి చెరువులు,వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి

చేశారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతోమందికి వైద్యాన్ని అందించారని ఘనత ఆయనదన్నారు.తెలుగుదేశంపార్టీ నుండి పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ తరఫున చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మూడోసారి బీ ఫామ్ అందుకున్నారని, హ్యాట్రిక్ సాధించి చంద్రబాబునాయుడికి కానుకగా ఇస్తారని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు పర్చూరు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. నేడు జరుగు నామినేషన్ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి భారీగా తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు, రావిపాటి సీతయ్య, కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్, కర్లపూడి నారాయణస్వామి, ఈరపనేని వాసు,సింగ్ చంద్రశేఖర్, గనిపిశెట్టి అయ్యప్ప సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, సతీష్,నిమ్మల సాంబశివరావు, పేరవల్లి వెంకట్రావ అభినందనలు తెలిపారు.

చంద్రబాబు నుండి బీ ఫారం అందుకున్న వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బీ ఫారం అందుకున్న బాపట్ల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ. అనంతరం వేగేశన నరేంద్ర వర్మ తీసుకున్న బీఫార్మ్‌కు, పిట్టలవానిపాలెం మండలం,

అల్లూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేగేశన నరేంద్ర వర్మ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు వేదమంత్రాలతో నరేంద్ర వర్మకి ఆశీస్సులు అందించారు.

టీడీపీలోకి నల్లమోతువారిపాలెం యువత

విశాలాంధ్ర - కర్లపాలెం : నల్లమోతువారిపాలెం యువత భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు.మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల బాపట్ల నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి వారందరికీ పార్టీలోకి స్వాగతం పలికారు.పార్టీలో చేరిన వారిలో సూరినేని మురళీ కృష్ణ, కుంటా కృష్ణమూర్తి, తోట శ్రీనివాసరావు,తాండు శ్రీనివాసరావు, గుర్రాల అప్పారావు, బీసాబత్తుని గణేష్,ఇక్కుర్తి నాగాంజనేయులు, మర్రి కాటం రాజు, సోమ సాంబయ్య,తోట వెంకటేశ్వర్రావు, తోట వంశీ,దొడ్డక రాజు,తోట వెంకయ్య, బందారు చంద్రయ్య,రాసూరి భావనారాయణ,రాసూరి వెంకటేశ్వర్లు, చేవూరి పాండురంగారావు,రావూరి శ్రీనివాసరావు,మాడా రాంబాబు, పులి బ్రహ్మయ్య, రాసూరి బ్రహ్మయ్య,తలపల వెంకటేష్,దొడ్డక హేమంత్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఎన్నికల విధుల్లో ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కోవాలి

ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

విశాలాంధ్ర-ఒంగోలు : త్వరలో జరగబోవు ఎన్నికల నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బందికి ఆదివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో “మాబ్ ఆపరేషన్ డ్రిల్, లాఠీ డ్రిల్, స్మోక్ గన్ ఫైరింగ్ డ్రిల్, స్ట్రెచర్ డ్రిల్, టియర్ గ్యాస్ ఫైరింగ్ ప్రాక్టీస్ మరియు వీఐపీ భద్రతలో కీలకంగా వ్యవహరించే రోప్ పార్టీ డ్రిల్ ను” నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు ఇలాంటి డ్రిల్స్ ఎంతో దోహదపడతాయని, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి, ఆందోళనల సమయాల్లో అల్లరిమూకలను ఎలా చెదరగొట్టాలి, సమస్యను అదుపులోనికి తీసుకువచ్చి ఎలా సద్దుమణిగేలా చేయాలి, అల్లరిమూకలను నివారించేందుకు ఏ విధమైన సమయస్ఫూర్తి, సంయమనం పాటించాలి తదితర అంశాలపై మాబ్ ఆపరేషన్ డ్రిల్స్ ద్వారా పోలీసు సిబ్బందికి మెలకువలను తెలియజేసారు. అంతేకాకుండా ప్రతికూల పరిస్థితుల్లో స్టోన్ గార్డ్, హెల్మెట్, లాఠీ, షైక్, టియర్ గ్యాస్ ఆయుధం మొదలైన ఇతర పరికరాలను సమర్థవంతంగా ఎలా ఉపయోగించాలి, లాఠీఛార్జ్ ఏ సమయంలో చేయాలి, స్మోక్ గన్, భాష్పవాయువు ప్రయోగాలను ఏలాంటి సందర్భాల్లో అనుసరించాలనే విషయాలపై పూర్తి అవగాహన కల్పించారు. టియర్ గాస్ ఫైరింగ్ ప్రాక్టీస్ లో భాగంగా ఒక టియర్ గ్యాస్ షెల్ను కూడా గ్రౌండ్ నందు ఫైర్ చేసి సిబ్బందికి అవగాహన కల్పించారు. అదేవిధంగా విఐపి బందోబస్తు డ్యూటీలో కీలక పాత్ర పోషించేటువంటి రోప్ పార్టీ లను 3 లేయర్స్ గా విభజించి ప్రాక్టీస్ చేసి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించి అన్ని విషయాలపై ఈ డ్రిల్స్ లో పోలీస్ సిబ్బందికి వివరించారు. అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఒక పోలీసు నిష్ణాతులు కావాలని, ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి సమస్య, అవాంఛనీయ సంఘటనలు తలెత్తిన ఎదుర్కొనేలా సంసిద్ధంగా ఉండాలని సూచించారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

విశాలాంధ్ర - చీరాల : ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చీరాల డీఎస్పి బేతపూడి ప్రసాద్ అన్నారు. ఆదివారం చీరాల డిఎస్పి కార్యాలయంలో ఎన్నికల నియమావళికి సంబంధించి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బేతపూడి ప్రసాద్ మాట్లాడుతూ పోలీసులు ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తామని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పాత్రికేయులు కూడా పూర్తి సమాచారం తెలుసుకొని వార్తలు రాయాలన్నారు. టీడీపీ నాయకులు అద్దంకి భవాని సెంటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లారని 22టైర్లు ఉన్న ట్రాలిపై డిజె పెట్టారని,డిజెకు అనుమతి లేదని టీడీపీ నాయకులకు ప్రత్యేకంగా ఫోన్ చేసి చెప్పి ఆర్డర్ కాపి అందజేసినప్పటికీ నిబంధనలు అతిక్రమించారు కాబట్టే కేసులు కట్టామన్నారు. ర్యాలీలలో అనుమతి పొందిన వాహనాలు మాత్రమే వినియోగించాలని ఎలక్షన్ కమీషన్ ఇచ్చిన నిబంధనలు అన్ని రాజకీయా పార్టీలు కచ్చితంగా పాటించాలని సూచించారు.

నేడు గొట్టిపాటి లక్ష్మీ నామినేషన్

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. కురిచేడు రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వచ్చి తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేయనున్నట్లు గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవి, మాజీ శాసనసభ్యులు నారశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పలువురు జిల్లా నాయకులు ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

వధువును ఆశీర్వదించిన మేరుగు నాగార్జున

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడు గ్రామనికి చెందిన గుండవరపు సుబ్బారావు కుమార్తె వివాహ వేడుకల కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున ఆదివారం హాజరై ఈ సందర్భంగా నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు, వీరి వెంట పలువురు రాజకీయ నాయకులు ఉన్నారు.

బీఎన్ విజయ్ కుమార్ గెలుపునకు కృషి చేయండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : గ్రామాలలోని ప్రజలు కలిసికట్టు పనిచేసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి బివిన్ విజయ్ కుమార్ గెలుపునకు కృషి చేయలని బిజెపి మండల అధ్యక్షులు దుంపా కోటిరెడ్డి కోరారు. ఎన్నికలలో భాగంగా విస్తృత ప్రచారంలో ఉన్నబిఎన్ విజయ్ కుమార్‌ను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కలసిఈ సందర్భంగా దుంపా కోటిరెడ్డి మాట్లాడితూ గత 15 ఏళ్ళుగా మనందరికీ అందుబాటులో ఉంటూ మన అందరిలోఒకరిగా కలిసి మెలిసి తిరుగుతూ వారి సేవలు మనకే అంకితం చేసిన కల్మ కపటం లేని గొప్ప వ్యక్తి అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలును తీసుకువచ్చి అందించిన ఘనత వారిదే గ్రామాలు అభివృద్ధి జరగాయంటే విజయ్ కుమార్ కే సాధ్యపడిందని అన్నారు. మన ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యేగా అభ్యర్ధి బిఎన్ విజయ్ కుమార్ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధికమెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు పాలేటి మురళీ ఓసి అధ్యక్షులు మండవ రామారావు బీసీ అధ్యక్షులు రావులపల్లి వెంకటరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుమంచి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటికి అండగా నిలవండి

విశాలాంధ్ర - బల్లికురవ : రాబోవు సార్వత్రిక ఎన్నికలలో అద్దంకి నియోజకవర్గ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు ప్రజలంతా అండగా నిలిచి గెలిపించాలని గొట్టిపాటి కమల కిషోర్ కోరారు.ఆదివారం మండలంలోని కొత్తపాలెం గుంటుపల్లి గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా గొట్టిపాటి కమల కిషోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గొట్టిపాటి రవికుమార్‌ను గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. యువతకు రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్న పేద బడుగు,బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్న తెలుగుదేశం,బిజెపి, జనసేన కూటమితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎకరామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 15 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గ్రామానికి చెందిన 15 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. ధూళిపాల వెంకటస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,సమక్షంలో వైసీపీ నేతల టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా వైసీపీ ప్రభుత్వం చేసిందని మరలా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల సాంబశివరావు, టి.అశోక్, కే.వెంకటశివ, పి.రవి,హాజర్, రసూల్, దరియా వలి పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు

డాక్టర్ సజ్జ హేమలత

విశాలాంధ్ర - వేటపాలెం : తెలుగు దేశం గెలుపు రాష్ట్రాభివృద్ధికి మలుపని టీడీపీ నాయకురాలు సజ్జ హేమలత అన్నారు.ఆదివారం వేటపాలెం మండలంలో సజ్జ హేమలత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సజ్జ హేమలత మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య గెలుపే లక్ష్యంగా ప్రతి టీడీపీ నాయకుడు కృషి చెయ్యాలన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను, బీసీ డిక్లేషన్ ద్వారా వచ్చు ప్రయోజనాలను ప్రజలకు వివరించి ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కొండయ్య ని గెలిపించాలని కోరారు.విజన్ ఉన్న విజ్ఞుడు నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.సూపర్ సిక్స్ పథకాల ఆవశ్యకతను వివరిస్తూ ముందుకు సాగారు.చీరాల నియోజకవర్గ అభివృద్ధి ప్రధానంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో మాజీ డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సజ్జ వెంకటేశ్వరరావు,వేటపాలెం మండల అధ్యక్షులు బొగ్గల పార్థసారథి, వేటపాలెం మండలం ప్రధాన కార్యదర్శి పల్లపోలు శ్రీనివాసరావు,పందిళ్లపల్లి గ్రామ అధ్యక్షులు పేరిశెట్ల బాలచందర్ మరియు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కొల్లా సుభాష్

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని నాగులపాలెంకు చెందిన మాజీ జడ్పీటీసీ, సీనియర్ నాయకులు కొల్లా సుభాష్‌బాబు తన అనుసరులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఏలూరి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేస్తానని సుభాష్ తెలిపారు. వీరివెంట పార్టీలో చేరిన నాగులపాలెం, ఉప్పుటూరు, పర్చూరు వాసులు ఉన్నారు.

ఏలూరి నామినేషన్‌కు టీడీపీ శ్రేణులు తరలిరావాలి

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు టీడీపీ అభ్యర్థిగా ఏలూరి సాంబశివరావు సోమవారం నామినేషన్ దాఖలు చేస్తారని ఏలూరి క్యాంప్ కార్యాలయ ప్రతినిధి తెలిపారు. క్యాంప్ కార్యాలయం నుండి ఉదయం 9 గంటలకు భారీ ప్రదర్శనగా బయలుదేరుతారని, మార్టూరులోని పార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తారని, గన్నవరం రోడ్డులోని శ్రీవినాయకస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. అక్కడ నుండి యద్దనపూడి మీదుగా జాగర్లమూడి చేరుకొని మహంకాళీమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి పెద్దివారిపాలెం చర్చిలో జరిగే ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని కొల్లవారిపాలెం మీదుగా పర్చూరు సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించి పర్చూరు బొమ్మల సెంటర్‌కు చేరుకొని ఏలూరి ప్రసంగిస్తారు. అనంతరం మసీదులో జరిగే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయాన్ని చేరుకొని నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందిస్తారని ప్రతినిధులు తెలిపారు.

బి-ఫారం అందుకున్న గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అద్దంకి నియోజకవర్గం నుంచి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ఉండవల్లిలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా బి-ఫారం అందుకున్నారు.

'ఉగ్ర'కు బీఫారం అందజేసిన చంద్రబాబు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి ఆదివారం టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అమరావతిలో బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా కనిగిరి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, బాగా కష్టపడితే కనిగిరిలో టిడిపికి భారీ మెజారిటీ వచ్చే అవకాశం ఉందని నరసింహారెడ్డికి సూచించారు. ప్రజలందరూ తెదేపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకుని వచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని చంద్రబాబు నాయుడు కోరారు.

కాంగ్రెస్ అభ్యర్థి షేక్ సైదా రేపు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఇండియా కూటమి బలపరిచిన మార్కాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ సైదా 22వ తేదీ సోమ వారం ఉదయం 10:30 గంటలకు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఒక సెట్ నామినేషన్ పత్రం దాఖలు చేయనున్నట్లు ఇండియా కూటమి నాయకులు అందె నాసరయ్య (సిపిఐ) డి. సోమయ్య (సిపిఎం) వి .సుదర్శన్ (ఆప్) షేక్ రెహానాభాను (కాంగ్రెస్) నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

వివాహ వేడుకలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనువాసులు మేనల్లుడు మేకల ఏడుకొండలు వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ శనివారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు కొండలు, విశాలాక్షి దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, ఓకే రెడ్డి, మూలే గోపాల్ రెడ్డి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జగనన్న మళ్ళీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు

కుందూరు నాగార్జునరెడ్డిని ఆదరించండి

విశాలాంధ్ర-కొమరోలు : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి సతీమణి కల్పన, సోదరీలు పద్మ, అరుణలు కొమరోలు పట్టణంలో ఇంటింటికి తిరిగి గత ఐదు సంవత్స రాలుగా జగన్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన స్థానికంగా అందుబాటులో ఉంటున్నారని, ప్రజా సమస్యలను పరిష్కరించటమే ధ్యేయం, కావున కుందూరు నాగార్జునరెడ్డి ఆదరించి, గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న మళ్ళీ సి.యం అయితేనే సంక్షేమ పథకాలు వస్తాయని, గిద్దలూరు నియోజకవర్గ ప్రజలంతా మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి పోటీ చేయుచున్న కుందూరు నాగార్జునరెడ్డికి మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామదేవతల గ్రామోత్సవం,పొంగళ్లు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో అంకాలమ్మ పోలేరమ్మ గ్రామదేవతల ఉత్సవాల సందర్భంగా శనివారం రాత్రి అంకాలమ్మ పోలేరమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టరుమీద పీఠంపై పూలమాలలు వేపతోరణాలు నిమ్మకాయల దండలతో అలంకరణ చేశారు. అనంతరం దేవస్థానంలో అంకాలమ్మ పోలేరమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పీఠంపై ప్రతిష్ఠించి అనంతరం పూజలు నిర్వహించి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మేళతాళాలు తప్పెట్లు బాణసంచా పేలుళ్లతో గ్రామస్థులు పెద్దలు యువకులు మహిళలు డిజెసౌండ్స్ కేరింతలు డ్యాన్సులు వేస్తూ గ్రామంలో అంకాలమ్మ పోలేరమ్మ అమ్మవార్లను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

అంకాలమ్మ, పోలేరమ్మలను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కదిరి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : శీలంవారిపల్లి గ్రామంలో శ్రీ కోదండరామస్వామి కళ్యాణ మహోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ అంకాలమ్మ, పోలేరమ్మ అమ్మవార్లకు పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, కదిరి ప్రకాష్ రావు, కదిరి పార్థసారథి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పొంగళ్ళు పెట్టుకొని అనంతరం అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ అర్చకులు డి రోశయ్య తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేసారు. ఈ కార్యక్రమంలో కదిరి రవణయ్య, కోవిలంపాడు సర్పంచ్ షేక్ బుజ్జి, మాజీ యంపిటీసీ మునగల నారాయణరెడ్డి, మురం కాశిరెడ్డి, కొట్టే శ్రీను, వెంకయ్య, శీలం మాధవరెడ్డి, జక్కం వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో సత్తా చాటిన నారాయణ విద్యార్థులు

విశాలాంధ్ర -ఒంగోలు : స్థానిక ధారా వారి తోటలోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో జరిగిన మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్, కంప్యూటర్స్, సోషల్ జనరల్ నాలెడ్జిలలో జరిగిన పోటీలలోమొదటి స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం పెద్దిరెడ్డి, ఆర్ ఐ, ప్రిన్సిపల్ వేదవతి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం పుస్తకాలలో ఉన్నది మాత్రమే కాకుండా ఎటువంటి పోటీ పరీక్షలనైనా ఎదుర్కొని విజయాలను సాధించే దిశగా నారాయణ ఒలంపియాడ్ స్కూల్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని అన్నారు. పలు ర్యాంకులు పథకాలు సాధించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. విజయాలు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శరత్ పాల్గొన్నారు.

టీడీపీ బీఫారం అందుకున్న మాగుంట



విశాలాంధ్ర-ఒంగోలు : ఉండవల్లిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి బిఫారం అందుకున్నారు. అసెంబ్లీ అభ్యర్థులు దామచర్ల జనార్ధన్‌కి,డోల బాల వీరాంజనేయ స్వామికి, కందుల నారాయణ రెడ్డికి,డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి ,ముత్తుముల అశోక్ రెడ్డికి, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి,గుడూరు ఏరిక్షన్ బాబు కి మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు బి. ఫారం అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు.

బోధనంపాడుకు 'మన ఊరికి మన శివన్న'

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక మండలంలోని బోధనంపాడు గ్రామపంచాయతీలో మరియు అలవలపాడు గ్రామాలలో మన ఊరికి మన శివన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ మే రువ సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి భూసేపల్లె శివప్రసాద్ రెడ్డి మరియు జడ్పీ చైర్ పర్సన్ బుచేపల్లి వెంకాయమ్మ నందిని గార్లు పై రెండు గ్రామాలలో రోడ్ షో నిర్వహించగలరు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అభిమానులు సచివా లయ కన్వీనర్లు జడ్పిటిసి ఎంపిటీసీలు ఏఎంసి డైరెక్టర్లు జిల్లా వివిధ శాఖల అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు గృహసారదలు సర్పంచులు గ్రామ వార్డు నెంబర్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వైఆర్‌జడ్పీ హైస్కూల్‌లో ఇంటర్మీడియట్‌కు అనుమతి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ఎంఎస్‌పి కాలనీలో ఉన్న వై ఆర్ జడ్పీ హైస్కూల్లో ఈ విద్యా సంవత్సరము ప్రారంభంలో ఇంటర్మీడియట్ కు అనుమతి లభించినట్లు ప్రధానోపాధ్యాయులు పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలియజేశారు. జూన్ 1 నుండి అడ్మిషన్లు జరుగుతున్నాయని ప్రస్తుతము ఎంపీసీ సీఏసి కోర్సులు మాత్రమే ఈ సంవత్సరము బోధన చేయబడుతుందని తెలియజేశారు. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు గతంలో దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి వచ్చేదని ప్రస్తుతము అలా కాకుండా ఈ సమస్యల నుంచి పై రెండు కోర్సులకు బోధన జరుగుతుందని జూన్ 1 నుండి అడ్మిషన్లు ప్రారంభమవుతాయని తెలియజేశారు.

వన్యప్రాణిని వేటాడిన కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-గిద్దలూరు : వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని దిగ్గువ మెట్ట డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ వేటగాళ్లను హెచ్చరించారు. గత సంవత్సర కాలంగా కణితిని వేటాడి చంపిన కేసులో ముద్దాయిగా ఉన్న మన్నెం రంగయ్య సంవత్సర కాలంగా పరారీలో ఉన్నాడు. నిందితుడు నరుకుడు తిప్ప వద్ద అటవీ ప్రాంతంలోని సంచరిస్తుండగా పక్క సమాచారంతో డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ తన సిబ్బంది తో కలసి అతి చాకచక్యంగా నిందుతుడిని వెంటాడి పట్టుకున్నామన్నారు. అనంతరం నిందుతుడిని గిద్దలూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ ముందు హాజరుపరుచగా మే 3 వరకు అతనికి రిమాండు విధించగా అతడిని గిద్దలూరు సబ్ జైలుకు తరలించడం జరిగిందిని డిప్యూటీ రేంజి అధికారి డి.వంశీకృష్ణ తెలిపారు. ఈ దాడుల్లో అటవీశాఖ బిట్ అధికారులు ఎస్.ఏ ఖయుమ్,ఎన్. క్రాంతి తేజ,డి.లక్ష్మీ నాయక్,పి. సురేంద్ర,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీప్ బోరుకు మరమ్మతులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : వేసవకాలంలో వెలిగండ్ల ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఉన్న డ్రిప్పు బోర్ చెడిపోవటంతో బ్రాహ్మణ వీధిలో ఉన్న ప్రజలు సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన సర్పంచ్ హుటాహుటిన మెకానిక్ పిలిపించి మరమ్మత్తులు చేయించి ప్రజలను అవసరాలను తీర్చేందుకు వెంటనే పని పూర్తి చేయించారు ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు అనంతవరంలో దేవాలయ పునః ప్రతిష్ఠ

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అనంతవరం గ్రామం తేదీన శ్రీ గంగా పార్వతి సమేత ఓం మల్లేశ్వర స్వామి దేవస్థానం పున ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. గురువారం నుంచి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించి,ఆలయ ప్రతిష్ఠణం పూర్వ శిఖర కలశ ప్రతిష్ఠ ఉంటుందని ఆరు నూతన భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు.

జగన్ గెలుపు పేద వర్గాల గెలుపు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : జగన్ గెలుపు పేద వర్గాల గెలుపు అని, రాష్ట్రంలో ఎమ్మార్పిఎస్ వైసీపీకి తమ సంపూర్ణ మద్దతు తెలుపు తుందని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య అన్నారు. స్థానిక కోలాస్ హోటల్ నందు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్రహ్మయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోపు ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలైన వర్గీకరణ విషయం పట్టించుకోకుండా ,సుప్రీం కోర్టులోకి నెట్టిన మోడీకి మాదిగలు ఎందుకు ఓటు వేయాలన్నారు. దళిత,మైనార్టీ, క్రిస్టియన్‌లపై స్వాతంత్ర్యానంతరం ఎన్నడూ లేనివిధంగా దాడులు,హత్యలు, మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ, సభ్యసమాజం సిగ్గుపడేలా భౌతిక దాడులు చేస్తున్నందుకు మోడకి ఓటు వేయాలా అని ప్రశ్నించారు. చివరకు తినే తిండిపై కూడా నిషేదాలు విధిస్తున్నందుకు బిజెపికి ఓటు వేయాలా అన్నారు. 400 ఎంపి సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చి, లౌకిక వాదం లేకుండా చేస్తామన్నందుకు బిజెపికి ఓటు వేయాలా అన్నారు. 2014లో మాదిగల ఓట్లతో అధికారలోకి వచ్చిన చంద్రబాబు ఆ తర్వాత కాలంలో మాదిగ ఉద్యమాన్ని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపా రన్నారు. అటువంటి చంద్రబాబుకు ఓటెందుకు మాదిగలు వేయాలో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికలలో వైఎస్ జగన్‌ను, ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని, ఎమ్మెల్యేగా బాలినేని శ్రీని వాసులరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వైసీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి, ఐదుపోగుల అజయ్‌బాబు, రాజేంద్రకుమార్, చింతగుంట్ల రమేష్, సిహెచ్ సువర్ణ, ఐ శిఖామణి, పత్రా బంగారం, చిన్న, ఏసుబాబు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో ఆదివారం జరిగిన మందాడి వారి వివాహ వేడుకలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తనయుడు ముక్కు జయసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి యస్.డి అమీర్ బాబు,ఇర్రి కోటిరెడ్డి, నుచ్చుపొద ఉప సర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, యదాల మాలకొండయ్య, హాజరై వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని 38వ డివిజన్ నందు 38వ డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు జిల్లెళ్ల మూడి లక్ష్మీనారాయణ, సాయన అంజయ్య,శెన్నంశెట్టి రాంబాబులను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, బిన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది.వారితో పాటువారి అనుచరులు మరియు కుటుంబ సభ్యులు 50 మంది వైసీపీని వీడి టీడీపీ లోకి రావడం జరిగినది.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

దద్దాల నారాయణను ఆశీర్వదించండి

సర్పంచ్ మంజు భార్గవి

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీలో ఒకడైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ని ఆశీర్వదించాలని ఆయన సతీమణి హుస్సేన్ పురం సర్పంచ్ దద్దాల మంజు భార్గవి కోరారు. ఆదివారం మండలంలోని ఇమ్మడి చెరువు, నడింపల్లి, కమ్మ పాడు, మోటుపల్లి తదితర గ్రామాల్లో ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి వైసీపీ ముఖ్య నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జగనన్న ఆశీస్సులతో కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా దద్దాల నారాయణ, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పోటీ చేస్తున్న వీరిద్దరి ఎన్నికల గుర్తు ఫ్యాన్ పై ఓటు వేయాలన్నారు.

నేడు అన్నా నామినేషన్

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు సోమవారం నామినేషన్ వేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. నామినేషన్ సందర్భంగా సత్యనారాయణ స్వామి గుడి నుంచి ప్రారంభమై కోర్టు సెంటరు వరకు ర్యాలీ ఉంటుందని చెప్పారు. ర్యాలీకి మార్కాపురం నియోజకవర్గంలోని అన్నీ మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, జగనన్న అభిమానులు, పార్టీ నాయకులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని రెడ్డెంవారిపల్లి గ్రామంలో శ్యామల శ్రీనివాసులురెడ్డి వివాహ వేడుకల కార్యక్రమానికి పాల్గొన్న కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నరసారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కుందూరు నారాయణరెడ్డి, రెడ్డెం తిరు పతిరెడ్డి, గాయం రామిరెడ్డి, సానికొమ్మ బ్రహ్మారెడ్డి, ముక్కు నాగేశ్వరరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి లు, నాయకులు పాల్గొన్నారు.

25న దద్దాల నారాయణ నామినేషన్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఈనెల 25న గురువారం నామినేషన్ వేయనున్నారు. ఇటీవల ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దద్దాల నారాయణకు బిఫామ్ అంద జేయడం జరిగింది. నామినేషన్ ప్రక్రియ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ,విస్తృతంగా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు హాజరు కానున్నారు. ఆరోజు కనిగిరి పట్టణంలో వేలాది మందితో దద్దాల నారాయణ యాదవ్ ర్యాలీగా తరలి వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు.

ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు తొండేపు బుచ్చయ్య

విశాలాంధ్ర-ఒంగోలు : పోరాటయోధుడు, ఆదర్శ కమ్యూనిస్టు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు, అఖిల భారత రైతు -కూలీ సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ తొండేపు బుచ్చయ్యకు విప్లవ జోహార్లు తెలియజేస్తూ వారి బాటలో నడవాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ చిట్టి పాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కామ్రేడ్ తొండపు బుచ్చయ్య 3 వ వర్ధంతి సభ ఆదివారం ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో జరిగింది. ఈ సభకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సిఎస్ సాగర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా కామ్రేడ్ చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా యద్దనపూడి మండలం పెద్ద జాగర్లమూడిలో ఒక మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టిన బుచ్చయ్య కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు నమ్మి, ఆచరించిన వ్యక్తి అన్నారు. 1945లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న తర్వాత 2021 ఏప్రిల్ 21 తేదీన ఆయన మరణించే వరకు కమ్యూనిస్టు పార్టీని వదల లేదన్నారు. బుచ్చయ్య జిల్లాలో అనేక భూ పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్, జిల్లా కార్యదర్శి సిసింద్రీ బాబు, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు చొప్పర జాలన్న, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ నాగరాజు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు పద్మ,మహేశ్వరి,అమ్మాజీ, ఐఎఫ్టియు నాయకులు రంగారావు,నారాయణ, అరుణోదయ కళాకారుడు నాతాని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-నాగులుప్పపాడు : మండలంలోని ఈదుమూడిగ్రామంలో మనం-మనఊరు-మన-ఈదుమూడి సేవాసంస్థ వ్యవస్థాపకులు కాపూరి వాసు ఆద్వర్యంలో ప్రతినెల ఆరోగ్య సిరి లో భాగంగా ఒంగోలు శ్రీరామ్ మల్టీ స్పెషాలిటీ వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు ఈసందర్బంగా 127మందికీ బిపి షుగర్ ,ఇసిజి, రక్తపరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు ఈసందర్బంగా వ్యవస్థాపకులు వాసు మాట్లాడుతూ గ్రామీణప్రాంతంలో పేదలకు సరైన వైద్యం అందని నేపద్యంలో మాసంస్థద్వార ప్రతినెల వైద్యశిభిరం నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు అదేవిదంగా గ్రామంలో అనేకసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో పచ్చదనం ఉట్టేపడేలా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు సరియు, ధీరజ్, పల్లవ్, సంస్థ సభ్యులు మేడా బ్రహ్మయ్య, ఉప్పల వెంకట్రామయ్య, ప్రసాదు, కుర్రా వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి అభివృద్ధి ప్రదాత 'ఉగ్ర'ను గెలిపించండి

యువ పారిశ్రామికవేత్త యారవ

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి అభివృద్ధి ప్రదాత ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని యువ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండలంలోని పడమర కట్టకిందపల్లి గ్రామపంచాయతీ పరిధిలో యారవ శ్రీనువాసులు ఆధ్వర్యంలో బాబు షురిటి-భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలగురించి ప్రతి ఇంట వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి 2009 నుండి 14 వరకు ఎమ్మెల్యేగా కనిగిరి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. వైసిపి ఐదు సంవత్సరముల పాలనలో కనిగిరి నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. కనిగిరి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మే 13న జరుగు ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈనెల 24న ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, కావేరి రసూల్, స్థానిక టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. నీటి కొరత లేకుండా చేస్తా

వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తాగునీరు,మురికి కాలువల ప్రక్షాళన,దోమల నివారణ,వీధి దీపాలు మొదలగు సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటానని నియోజకవర్గ టీడీపి జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ప్రజలకు హామీ ఇచ్చారు.బాపట్ల పట్టణంలో గల 10,11,12, 14 వార్డుల ఎన్నికల ప్రచారం సాగించి.ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలపై వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ వచ్చేది తమ సంకీర్ణ కూటమే అని,చంద్రన్న సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందన్నారు.నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా పెట్టుకున్నారని నరేంద్ర వర్మ రాజు అన్నారు.పేద,బడుగు, బలహీన వర్గాలతో పాటు,మైనారిటీల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అందుకు అనుగుణంగా వృద్ధాప్య పెంక్షన్లను రూ.4000లకు పెంచామన్నారు.బిడ్డల చదువుకోసం ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి రూ.15000లు ఇస్తామన్నారు.మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో ప్రయాణంతో పాటు,సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రతి ఇంటికీ ఇవ్వనున్నామన్నారు.పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఆడపడుచుకి నెలకు రూ.1500ల ఆర్థిక సహాయం,రైతులకు ఏటా రూ.20000ల పంట సహాయాన్ని తమ ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ప్రజలకి వివరించారు. సూపర్ సిక్స్‌తో పాటు లోకల్ మేనిఫెస్టోలో భాగంగా నియోజకవర్గ ప్రజలకు ఉత్తమ పరిపాలన అందించేందుకు అహర్నిశం శ్రమిస్తానని,సైకిల్ గుర్తుకి ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు.అలాగే బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపి,బీజేపి,జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీలోకి 15 కుటుంబాలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీకి చెందిన 15 కుటుంబాలు ఆదివారం టీడీపీ నుండి వైసీపీ పార్టీలోకి చేరడం జరిగింది.అనంతరం వారికి కనిగిరి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సమక్షంలో వైసీపీ పార్టీలో చేరినవారికి కండవల కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి,గురు ప్రసాదు, ఆదినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుమల్ల బ్రహ్మాచారి, ముసలయ్య, రమణారెడ వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డాక్టర్ 'ఉగ్ర' నామినేషన్‌కు తరలిరండి

పువ్వాడి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీఏ కూటమి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ ఈ నెల 24వ తేదీన వేయనున్నారు. మండలం నుండి అధిక సంఖ్యలో నామినేషన్ కార్యక్రమానికి తరలిరావాలని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కోడిగుంపల బండిపాలెం అయ్యవారిపల్లి బోడవాడ తదితర గ్రామాలను పువ్వాడి పర్యటించారు. ఆయ గ్రామాల నాయకులతో పువ్వాడి చర్చించారు. 24వ తేదీన కనిగిరి అమరావతి గ్రౌండ్ నుండి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వేలాదిమంది టీడీపీ బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు కలిసి నామినేషన్ వేయడం జరుగుతుంది. ప్రతి గ్రామం నుండి టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు ఉగ్ర నరసింహారెడ్డి అభిమానులు వేలాదిగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సి ందిగా పువ్వాడి వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు,ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, పువ్వాడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్ర నామినేషన్‌కు వేలాదిగా తరలిరావాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఒంగోలు టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఈ నెల 24వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారని ఈ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి వేలాది మంది తరలివచ్చి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒంగోలు తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ రజ్జుబాషా కోరారు. బీజేపీ,జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమం గురించి శనివారం స్థానిక టీడీపీ కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన జరిగే ఉగ్ర నామినేషన్ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉగ్ర నామినేషన్‌కి కదిలిరండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ నెల 24న కనిగిరిలో టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి నామినేషన్ వేయనున్నందున వెలిగండ్ల మండలం, కంకణంపాడు పంచాయతీ లోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించండి

ఆత్మీయ సమ్మేళన సభలో మాగుంట, కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఎన్డీఏ కూటమి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మా గుంట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన కొనకనమిట్ల లోని హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో టిడిపి నాయకులు కార్యకర్తలతో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. మీ అభిమానం ఉత్సాహం చూస్తుంటే టిడిపి అధికారంలోకి రావడం ఖాయం అనిపిస్తుంది అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తాను అధికారంలో లేకున్నా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరి స్తున్నామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లాగా ప్రకటించి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తానని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే టిడిపి కి ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశానికి టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసానిరామిరెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్ చప్పిడి రామలింగయ్య నాయకులు తాటిరెడ్డి వెంకటేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ నారాయణరెడ్డి నీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలుపుకు ప్రతి ఒక్కరూకృషి చేయాలని కోరారు. తొలుత దొనకొండ అడ్డరోడ్ నుంచి నాయకులు కార్యకర్తలు శ్రీనివాసులు రెడ్డి నారాయణరెడ్డి లకు ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మోటార్ సైకిల్ పై ర్యాలీతో కొనకనమిట్ల సభాస్థలికి చేరుకున్నారు అనంతరం మాజీ ఏఎంసీ చైర్మన్ రామలింగయ్య మనమల్లు పుట్టినరోజు సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు పుట్టినరోజు పురస్కరించుకొని మా గుంట కందుల కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జవ్వాజి భాషపతి నాయుడు కాశిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ముక్కాల శ్రీనివాసులు రెడ్డి మువ్వా కాటమరాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తిలో సంపూర్ణ సేవలందించిన నాగభూషణాచారి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి విద్యార్థిని విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులలో నాగభూషణాచారి మొదటి వరుసలో ఉంటారని సిఎస్ పురం ఎంఈఓ జే ప్రసాదరావు తెలియజేశారు. మే నెలలో పదవీ విరమణ చేయనున్న గణేషుని పల్లి ప్రధానోపాధ్యాయులు నాగభూషణాచారి ఉద్యోగ విరమణ సన్మాన సభ పి మాలకొండయ్య టీచర్ అధ్యక్షతన స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ సహజమే అని టీచర్ తన ఉద్యోగ జీవితంలో చక్కగా పనిచేశారని కొనియాడారు. సిఎస్పురం ఎంఈఓ 2 రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ నాగభూషణాచారి విద్యార్థుల మనసుల్లో మంచి పేరు ప్రఖ్యాతులు పొందారని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు నాగభూషణా చారిని ప్రశంసించారు. కార్యక్రమంలో నాగభూషణా చారిని అందరూ ఘనంగా సన్మానించారు.

ఆర్య వైశ్యులకు అండగా ఉంటా

బూచేపల్లి శివప్రసాదరెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో ఆర్య వైశ్యులకు అండగా బూచేపల్లి కుటుంబం అండగా ఉంటుందని దర్శి నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ అన్నారు. ఆదివారం అద్దంకి రోడ్ లోని పద్మావతి కళ్యాణ మండపం నందు నియోజవర్గ స్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం జరిగినది. ఈ సమ్మేళనంలో ఆయన ప్రసంగిస్తూ ఆర్యవైశ్యులు చాలా సౌమ్యులు అని ఆర్యవైశ్యులు వివాదాలకు తావు లేకుండా పనిచేస్తారని అన్నారు. పదిమందికి సహాయపడే గుణం ఆర్యవైశ్యులకి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో సముచిత గౌరవం కల్పించారని అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్గా మన జిల్లాకు చెందిన కుప్పం ప్రసాద్‌ని నియమించి రాష్ట్రస్థాయిలో మంచి గౌరవం దక్కే విధంగా జగన్మోహన్‌రెడ్డి నియామకం చేపట్టనన్నారు. ఆర్యవైశ్యులకు వారు చేసుకునే వ్యాపారాలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారుల నుండి ఎటువంటి సమస్య లేకుండా చూస్తానని రాబోవు కాలంలో రేషన్ షాపుల్లో కూడా ఆర్యవైశ్యులకి స్థానం కల్పిస్తానని వారికి ఎక్కడ గౌరవం తగ్గకుండా చూస్తానని తెలిపారు. ఆర్యవైశ్యులు రాబోయే ఎన్నికలలో మీ ఆశీర్వాదం అందించాలని కోరారు. ప్రకాశం జిల్లా చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఆర్యవైశ్య ప్రముఖులు దేవకీ వెంకటేశ్వర్లు, దర్శి మాజీ ఏం చైర్మన్ సూరే చిన్న సుబ్బారావు, మునగ ఆంజనేయులు పానుగంటి కోటేశ్వరరావు కొల్ల భాస్కర్ పానుగంటి మోహన్ రావు, పలువురు ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.